**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 4 డిసెంబర్, 2019.

## పవన్‌కళ్యాణ్ తన వైఖరిని పునరాలోచించుకోవాలి.

అమిత్ షా లాంటి వాళ్ళే దేశానికి కావాలని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ప్రకటించడం రాజకీయ అవకాశవాదమని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) అభిప్రాయపడుతున్నది. తన వైఖరిని పునరాలోచించుకోవాలని సిపియం కోరుతున్నది.

రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ, మైనారిటీలు, దళితులపై దాడులను ప్రోత్సహిస్తూ, హిందీ భాషను బలవంతంగా రుద్దాలని, రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బతీయాలని, ప్రాంతీయ పార్టీలను నాశనం చేయాలని, రాజకీయంగా తమకు వ్యతిరేకంగా వున్న సంస్థలను, వ్యక్తులను సి.బి.ఐ., ఇ.డి. లాంటి సంస్థలను ఉపయోగించి దారిలోకి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్న అమిత్‌షా లాంటి వ్యక్తులే దేశానికి సరైనవాళ్ళని ప్రకటించడం ప్రజలను మరింత నిరంకుశంగా అణగదొక్కడానికి ప్రోత్సహించడమే అవుతుంది. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా పోరాడాల్సింది పోయి ఈ రకమైన ప్రకటనలు చేయడం సమంజసం కాదు.

కులానికి, మతానికతీతమంటూ ప్రకటించి ఒక మతతత్వ పార్టీ నేతలను కీర్తించడం సరైంది కాదు. బిజెపికి వ్యతిరేకంగా ఉద్యమిస్తానని చెప్పిన మాటకు కట్టుబడి తన వైఖరిని పునరాలోచించుకోవాలని సిపిఐ(యం) కోరుతున్నది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి